ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి



# డ్రగ్స్‌కు నో...
# జీవనానికి యెస్
## 2కే రన్‌తో అవగాహన



నిజామాబాద్ రూరల్: మార్చి, 29 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 2కే రన్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ కు నో జీవనానికిఎస్ నినాదంతో నిర్వహించిన ఈ రన్ ద్వారా యువతలో సన్మార్గం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా

-మిగతా 2లో..

# నిర్లక్ష్యానికి నిదర్శనం
## కేటాయింపులేని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



మెండోరా: మార్చి /29 (ప్రజా జ్యోతి)
మెండోరా మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు కేటాయించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. లిస్టులో పేర్లు వచ్చినప్పటికీ అర్హులైన పలువురు కుటుంబాలకు ఇళ్లు అందకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇళ్ల కోసం ఎంతోకాలంగా

-మిగతా 2లో..



## రోడ్డు ప్రమాదంలో
# ముగ్గురు మృతి



4 లో

# ధాన్యం దళారుల పాలు
## వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపం
## కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరం



9 లో

## సిరికొండ రేంజ్‌లో
# పెద్దపులి సంచారం
ప్రజలకు అప్రమత్తత సూచనలు చేసిన ఫారెస్ట్ అధికారులు



4 లో

# డ్రగ్స్‌కు నో... జీవనానికి యెస్





కమిషనర్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని, వారి శక్తి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. క్రీడలు, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని, డ్రగ్స్ వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.

డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే 100 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్ ఫ్రీ సమాజ నిర్మాణానికి ప్రజలు, యువత, మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నృత్యాలు, నాటకాల ద్వారా మత్తు పదార్థాల దుష్పరిణామాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం బైపాస్ చౌరస్తా నుంచి ఐడీఓసి కార్యాలయం వరకు



2కే రన్ నిర్వహించారు. రన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, ఏసీపీ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు ఎండి షరీఫ్, ఆనంద్ సాగర్, పోలీస్ సిబ్బంది, గిరిరాజు, సీఎస్ఐ, వివేకానంద, డైట్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి




**గాంధారి, మార్చి 29 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డ సమీపంలో శనివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఎస్. ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... రాంపూర్ గడ్డలోని భావన రైస్ మిల్లులో పనిచేస్తున్న బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ముగ్గురు కార్మికులు గాంధారి వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి సుమారు 11 గంటల సమయంలో అధిక వేగంతో ప్రయాణిస్తున్న బైక్ రాంపూర్ గడ్డ కల్వర్ట్ వద్ద అదుపుతప్పి స్కిడ్ అయి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో బాధితుల తలకు తీవ్ర గాయాలు కావడంతో



పాటు ముక్కు, చెవుల నుంచి రక్తస్రావం జరగడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించి ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు. మృతులను లాల్తూర్ ముఖియా (21), రాహుల్ (21), జావీద్ అంసారి (22)గా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ అధిక వేగం ప్రాణాంతకమని, వాహనదారులు డ్రైవింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం

ఎదురుచూస్తున్న లబ్ధిదారులు ప్రస్తుతం అద్దె ఇళ్లలోనే జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల నెలా అద్దె చెల్లించడం భారంగా మారిందని, ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న తమకు నిరాశే మిగిలిందని బాధితులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా, నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి దారుణంగా మారింది. డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల చుట్టూ ముండ్ల చెట్లు, అడవి మొక్కలు విస్తరించి ఇండ్లు అరణ్యాన్ని తలపిస్తున్నాయి. శుభ్రత, సంరక్షణ లేకపోవడంతో ఆ పరిసరాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న ఆలస్యంపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనీలో శుభ్రత పనులు చేపట్టి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుని, లబ్ధిదారుల కలలు కన్నా ఇల్లు అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిరికొండ రేంజ్‌లో పెద్దపులి సంచారం

నిజామాబాద్ రూరల్ : మార్చ్, 29 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా సిరికొండ రేంజ్ పరిధిలోని జినిగాల అటవీ బీట్ ప్రాంతంలో పెద్దపులి సంచారం కొనసాగుతున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రేంజ్ పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ డివిజన్ ఎఫ్‌డీఓ భవాని శంకర్, సిరికొండ రేంజ్ ఆఫీసర్ కె. నర్సింగరావు సూచించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలకు సమీప గ్రామాల ప్రజలు రాత్రివేళల్లో అడవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పశువులను సురక్షితంగా కాపాడుకోవడంతో పాటు, ఎక్కడైనా పులి సంచారం గమనించిన వెంటనే అటవీ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. పులి దాడుల వల్ల జంతువులు మృతి చెందిన పక్షంలో వెంటనే అటవీ అధికారులకు తెలియజేయాలని, అనంతరం వెటర్నరీ వైద్యుల ద్వారా పోస్ట్‌మార్టం నిర్వహించిన తరువాత ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందజేయబడుతుందని వివరించారు. అటవీ సమీప ప్రాంతాలలో పొలాల వెంబడి కరెంటు తీగలు పెట్టవద్దని ప్రజలకు సూచించారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గంగారం, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, కమ్మరపల్లి రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్ కండక్టర్‌పై దాడి ఇద్దరిపై కేసు నమోదు

నిజామాబాద్ రూరల్: మార్చ్, 29 (ప్రజా జ్యోతి)

ముగ్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టీఎస్‌ఆర్టీసీ బస్ కండక్టర్‌పై దాడి జరిగిన ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం నావిపేట గ్రామానికి చెందిన కండక్టర్ కొండపల్లి హనుమంతు విధి నిర్వహణలో ఉండగా, నిజామాబాద్ నుంచి చాద్మల్/ గంధారి వైపు వెళ్తున్న బస్సులో నర్సింగపల్లి గ్రామ సమీపంలో ఓ ప్రయాణికుడు బస్సు ఆపాలని గొడవకు దిగాడు.

బస్సు నిలిపిన అనంతరం ఆ వ్యక్తి కండక్టర్‌పై దుర్భాషలాడుతూ కర్రతో దాడి చేసి గాయపరిచాడు. అతనితో వచ్చిన మరో వ్యక్తి కూడా డ్రైవర్, కండక్టర్‌ను దూషిస్తూ బస్సు ప్రయాణాన్ని అడ్డుకున్నాడు.

బాధితుడి ఫిర్యాదు మేరకు టెడ్డూ సురేష్, నదిపి బాబయ్యలపై విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి, దూషణ, ప్రజా సేవకు అంతరాయం కలిగించిన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శ్రీ సీతారామ రాజరాజేశ్వర గరుడ నర నంది సేవ



రామారెడ్డి మార్చ్ 29 (ప్రజా జ్యోతి)

ఉభయ ఆలయాలలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి గరస్మంతుడు పల్లకి సేవ అదేవిధంగా రాజరాజేశ్వర స్వామి నరనంది సేవ ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా గ్రామంలోని పురవీధుల గుండా భక్తులకు దర్శనం కల్పించారు. అత్యంత సుందరంగా అలంకరించిన పల్లకి సేవ లో కన్నుల విందుగా ఉత్సవమూర్తులను పొందుపరిచడం జరిగింది. మహిళలు మంగళ హారతుల తో, చక్కెర ప్రసాదం, బెల్లం లాంటి తీపి వస్తువులను పంచడం ఆనవాయితీ ఈ యొక్క బ్రహ్మోత్సవాలలో గరుడ సేవా నరనంది సేవలు అత్యంత ప్రాధాన్యమైనవి అని గ్రామంలోని భక్తులు నమ్ముతారు.

గరత్మంతుడు గరుడసేవ....!

ఆదివారం ఉదయం గరుత్మంతుడు (గరుడ) వేద స్వరూపుడు. భగవంతుడిని మోసే భాగ్యం పొందిన పరమ భక్తుడు. అందుకే గరుడ సేవను వీక్షించడం వల్ల సర్వ పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.గరుడ సేవ అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా జరిగే ఈ ఉత్సవాల్లో శ్రీరామనవమి తదుపరి గరుడ వాహన సేవ జరుగుతుంది.ఈ రోజున స్వామివారికి అత్యంత పురాతనమైన, విలువైన 'మకరకంటి', 'సహస్రనామ మాల' మరియు 'లక్ష్మీ హారం' వంటి ఆభరణాలను అలంకరించడం స్వామి వారి ప్రీతి.గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల జ్ఞానం, మోక్షం మరియు సుఖశాంతులు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఈ యొక్క స్వామివారి సేవను అత్యంత పవిత్రంగా నియమ నిష్ఠలతో ఘనంగా ఈ సేవను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

**రాజరాజేశ్వర స్వామి వారికి నర నంది వాహన సేవ..!**

సాధారణంగా ప్రముఖ శైవ క్షేత్రాలలు (శివాలయాలలో) బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఒక విశిష్టమైన వేడుక.





?సాధారణంగా శివుడు నంది (వృషభం) మీద ఊరేగుతాడు. అయితే, కొన్ని ప్రత్యేక సందర్భాలలో లేదా నిర్దిష్ట క్షేత్రాలలో నర నంది వాహనాన్ని ఉపయోగిస్తారు. ఇక్కడ 'నర నంది' అంటే మానవ రూపం కలిగిన నంది (నందికేశ్వరుడు).ఈ వాహనం చూడటానికి మనిషి శరీరం, నంది ముఖం కలిగి ఉంటుంది. కొన్నిచోట్ల నంది దేవుడు మానవ రూపంలో ఉండి స్వామివారిని మోస్తున్నట్లుగా ఉంటుంది.నంది కేశ్వరుడు కేవలం వాహనమే కాదు, శివుని పరమ భక్తుడు మరియు గణాలలో ముఖ్యుడు. భక్తుడు భగవంతుడిని తన భుజాల పై మోస్తూ సేవించుకోవడం ఈ సేవలోని అంతరార్థం. నంది వాహన సేవ అత్యంత కీలకం.నర నంది సేవ అనేది అనేక పురాతన శివాలయాలలో నంది సేవ చాలా ప్రసిద్ధి.

?నర నంది వాహనం పై ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల అహంకారం నశిస్తుందని, మానసిక శాంతి కలుగుతుందని,శివకృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశనోళ్ళ రమేష్, సెక్రటరీ రాజేందర్, కోశాధికారి సౌడం నవీన్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, సుంకోజి గంగాధర్, మెడికల్ శ్రీనివాస్, ఫెర్టిలైజర్ నాగరాజు, డిష్ శ్రీను, మైపాల్, ఎర్రోళ్ల రాజు, పాలకవర్గ సభ్యులు,పిప్పరి లింబాద్రి,బి.బాలేష్,జి.స్వామి, ఆలయ పూజారులు, పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సీతాయిపల్లి లో వృద్ధురాలి దారుణ హత్య...



గాంధారి, మార్చి 29 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. డబ్బులు, బంగారం కోసం కోడలు అత్తను హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.పోలీసుల వివరాల ప్రకారం... కావటి రుక్మవ్వ (73)కు ముగ్గురు కొడుకులు ఉండగా, ఇద్దరు పెద్ద కొడుకులు మరణించడంతో వారి భార్యలు మాత్రమే గ్రామంలో ఉంటున్నారు. చిన్న కొడుకు హైదరాబాద్‌లో జీవనం సాగిస్తున్నాడు. రుక్మవ్వ మాత్రం వేరుగా నివసిస్తూ స్వయంగా వండుకొని జీవనం కొనసాగిస్తోంది.ఇదిలా ఉండగా రెండవ కొడుకు భూమయ్య భార్య కోటవ్వ తరచుగా అత్త రుక్మవ్వతో డబ్బుల విషయమై గొడవపడుతూ ఉండేది. ఈ నేపథ్యంలో నిన్న తెల్లవారుజామున రుక్మవ్వ నిద్రిస్తున్న సమయంలో కోటవ్వ తలపై బండతో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు.హత్య అనంతరం రుక్మవ్వ మెడలో ఉన్న బంగారు గుండ్లు, చెవికమ్మలు అపహరించి ఎవరికి తెలియకుండా నాటకాలు ఆడినట్లు ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు. అయితే స్థానికులు, బంధువులకు అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం అందించారు.మృతురాలి కుమార్తె భవానిపేటకు చెందిన సజ్జనపల్లి కిష్టవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఐ తెలిపారు.ఘటన స్థలాన్ని సదాశివనగర్ సి.ఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు పరిశీలించారు.



## జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మూల్యాంకన పరీక్షలు

బాన్సువాడ ఆర్ సి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)

ఉల్లాస్ నవ భారత సాక్షారత కార్య క్రమంలో భాగంగా మూల్యాంకన పరీక్ష ఆదివారం బిర్కూర్ మండలం లోని పి యం జె డ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో మూల్యాంకన పరీక్ష నిర్వ హించడం జరిగింది .ఇట్టి కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం చదవడం ,రాయడం లో వయోజన మహిళలకు ప్రాథమిక అంశాలు పై మూల్యాంకన పరీక్ష నిర్వ హించడం జరిగింది. 8 పేజీలతో కూడిన 20 ప్రశ్నల సరళి నీ వయోజనులకు 150 మార్కులకు ఇవ్వ నైనది .ఇట్టి కార్య క్రమంలో గౌరవ బిర్కూర్ సర్పంచ్ శ్రీ అరిగే ధర్మ తేజ బిర్కూర్ మండల విద్యాధికారి శ్రీ వెంకన్న బిర్కూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ వర్డ్ మెంబర్ నవీన్ సందర్శించడం జరిగింది పరీక్ష నిర్వాహకులు కె పి సిబ్బంది సీసీ భూమయ్య వి ఓ ఏ నాగమణి,హైమవతి శృతి జీవిత మేహరున్నిష నిర్వహించారు



## అమ్మలకు అక్షరాభ్యాసం... ఉల్లాస్ పరీక్ష విజయవంతం



గాంధారి, మార్చి 29 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ హై స్కూల్‌లో మహిళలకు నిర్వహించిన ఉల్లాస్ పరీక్ష కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 70 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాశారు. మహిళల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.పరీక్ష కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రేణుక-సంజీవ్ యాదవ్, డిపిఎం రాజయ్య, ఏపిఎం ప్రసన్నకుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో సిసి గొర్రె రాములు, సిఏలు లక్ష్మీదేవి, స్వప్న, లక్ష్మీ, ప్రియ, ప్రియాంక, కవిత, వనిత, సవిత కీలక పాత్ర పోషించారు.అలాగే గ్రామ సంఘం అధ్యక్షులు మమ్మాయి సాయవ్వ, హైమాబేగం, నిర్మలమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మహిళల అక్షరాస్యత పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

## ఓవర్ స్పీడ్‌తో కారు ప్రమాదం... యువకుడికి గాయాలు



గాంధారి, మార్చి 29 (ప్రజాజ్యోతి)

బాన్సువాడ నుంచి గాంధారి వైపు వస్తుండగా పోతంగల్ కలాన్ సమీపంలో కార్ అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు గాయపడ్డాడు.108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... కార్తీక్ (20) మద్యం సేవించి అధిక వేగంతో కార్ నడుపుతుండగా వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన కార్తీక్‌ను పరిశీలించారు.ఈ ప్రమాదంలో కార్తీక్‌కు ఎడమ కాలుకు ఫ్రాక్చర్‌తో పాటు శరీరంపై స్వల్ప గాయాలు అయినట్లు గుర్తించారు. ఆర్‌సీపీ డాక్టర్ మనీష్ సూచనల మేరకు అక్కడికక్కడే లెగ్‌కు స్ప్లింట్ కట్టి, అవసరమైన ఇంజెక్షన్లు, ఫ్లూయిడ్లు అందిస్తూ అతన్ని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రమేష్, పైలట్ ప్రకాష్ గౌడ్‌ల సేవలను పోతంగల్ కలాన్ గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు10

## ఛత్రపతి శివాజీ,అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**– భూమి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్‌ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.**



కామారెడ్డి ప్రతినిధి మార్చి 29. (ప్రజాజ్యోతి)

టెక్రియాల్ గ్రామం 13 వ వార్డులో జరిగిన ఛత్రపతి శివాజీ మాహారాజ్,బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావారి స్వామీ, స్థానిక కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు, కౌన్సిలర్లు కళ్ళే సావిత్రి సత్యం,మహేష్,సిద్ధిక్,వాజీద్,మాజీద్,భూపతి,మాజీ జెడ్పిటిసి కొత్తపల్లి మల్లన్న,మాజీ కౌన్సిలర్ శంకర్ రావ్, రవి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ శివాజీ ఆశయాలను సాధిస్తూ,అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లినప్పుడే వారికీ మనమిచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు.



# ఉల్లాస్ కార్యక్రమంలో భారీగా పరీక్షల నిర్వహణ

## మహిళల అక్షరాస్యతకు చైతన్యం



**కామారెడ్డిరూరల్, మార్చి 29 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో విద్యా చైతన్యాన్ని పెంపొందించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో డి ఆర్ డి వో సురేందర్ పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరీక్షలకు మొత్తం 200 మంది అభ్యాసకులు హాజరయ్యారు. ఉదయం నుంచే పరీక్షా కేంద్రానికి పెద్ద సంఖ్యలో అభ్యాసకులు చేరుకుని తమ పరీక్షలను రాశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడగా, నిర్వాహకులు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలోని మహిళలు ఎంతో ఉత్సాహంతో పరీక్షా కేంద్రానికి చేరుకుని పరీక్షలు రాయడం గమనార్హం. కుటుంబ బాధ్యతల మధ్య కూడా విద్యపై ఆసక్తి చూపుతూ ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డి ఆర్ డి వో సురేందర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ చదువుకోవాలని, తమ పిల్లలను కూడా చదివించాలని సూచించారు. "ప్రతి ఇల్లాలి చదువు ఇంటికి వెలుగునిస్తుంది. మహిళలు అక్షరజ్ఞానం పెంపొందించుకుని సమాజంలో ఉన్నతంగా జీవించాలి" అని ఆయన పేర్కొన్నారు. మహిళల సాధికారతకు విద్యే ప్రధాన ఆయుధమని, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు పాల్గొని మాట్లాడుతూ, గ్రామంలో విద్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అక్షరాస్యత పెంపొందించుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో ఏపీఎం మోయిజ్, శ్రీనివాస్, సీబీఓ ఆడిటర్ రాము, సీసీ స్వరూప, వీవోఏలు, అభ్యాసకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ ఉల్లాస్ కార్యక్రమం గ్రామంలో విద్యా ప్రాధాన్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించగా, మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఇది ఒక మంచి అడుగుగా నిలిచింది.

## ఉగ్రవాయిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**– కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం**



**కామారెడ్డి, మార్చి 29 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కొత్తగా నిర్మించిన ఇల్లును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఇల్లును ప్రారంభించిన అనంతరం గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆ ఇంటి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను అభినందించి, వారికి బట్టలు సమర్పించారు. పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు జరుగుతోందని తెలిపారు. ఇలాంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, యాదగిరి గౌడ్ పాల్గొని, ఇల్లు పొందిన కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామంలో మార్పులు తీసుకురావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉగ్రవాయి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపగా, ఈ కార్యక్రమం గ్రామంలో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించింది.

## క్యాసంపల్లి తండాలో ఉల్లాస్ పరీక్ష



**కామారెడ్డి రూరల్ మార్చి 29 ప్రజా జ్యోతి**
కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ హాజరై పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఆయన, విద్యార్థులు క్రమశిక్షణతో, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ ఉల్లాస్ పరీక్షకు మొత్తం 30 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, యువత, ఇతర నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామంలో విద్యాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పలువురు అభిప్రాయపడ్డారు.

14

**తిమ్మక్‌పల్లి గ్రామంలో**
గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షలు పారదర్శకంగా మరియు క్రమబద్ధంగా జరుగుతున్నాయా అని పరిశీలించారు. విద్యార్థులు ఏకాగ్రతతో, క్రమశిక్షణతో పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.
ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, వివో బాలలక్ష్మి, సంఘం అధ్యక్షురాలు సుజాత పాల్గొని పరీక్ష నిర్వహణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. మొత్తం 23 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, యువత పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామంలో విద్యాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మాచారెడ్డి మార్చి 29. (ప్రజా జ్యోతి)**
మాచారెడ్డి మండల కేంద్రం ఆదివారం అక్కాపూర్ గ్రామానికి చెందిన బట్ట రాజెళ్లు పొన్నాల నారాయణరెడ్డి అరిగే నాగలక్ష్మి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజలింగం, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి అధ్యక్షులు కురుమచంద్రం, యూత్ అధ్యక్షులు యుగేందర్, వడ్ల దేవరాజు, చిన్న దేవయ్య నర్సింలు, బాల్ నర్సు, నర్సింలు, నారాయణ, తిరుపతి రెడ్డి, రాజం చంద్రం గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## సకాలంలో రక్తాన్ని అందజేయడం అభినందనీయం

**– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 29. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీ (38) కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విశాల్ రెడ్డి సహకారంతో రక్తాన్ని కాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తనిధి కేంద్రాలలో రక్త కొరత ఏర్పడడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువత మానవత దృక్పథంతో రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతగా నిలిచిన విశాల్ రెడ్డికి, సహకరించిన సాయి కృష్ణకు అభినందనలు తెలియజేశారు

## స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడిగా డి జగదీశ్వరరావు ఎంపిక

**– మాజీ అధ్యక్షుడు అతిమామల శ్రీధర్ అభినందనలు**

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 29 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ అడ్వకేట్ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన డి జగదీశ్వరరావు. మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపాడు. ఈ సందర్భంగా అతిమాముల శ్రీధర్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాడు. ఇందులో ముఖ్యంగా న్యాయవాదుల సంక్షేమం, కోర్టు సదుపాయాల మెరుగుదల, వృత్తి సంబంధిత ఇబ్బందులను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరాడు. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ రావు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన బార్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి అన్ని రకాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు.



# అమ్మకు అక్షరమాల కార్యక్రమం

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 29 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా, భిక్కనూరు మండలంలో అమ్మకు అక్షరమాల కార్యక్రమం లో భాగంగా మహిళల అక్షరాస్యత అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 1400 మంది మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాయడం జరిగింది. జనవరి నెల నుండి ప్రతిరోజు రాత్రి వేళలో క్రమంగా చదువుకుంటూ, కనీసం బస్సు బోర్డులు చదవగలగడం చిన్న చిన్న అక్షరాల పేర్లను చదవడం చిన్నచిన్న లెక్కలను పరిష్కరించడం వంటి ప్రాథమిక విద్య నైపుణ్యాలు సాధించేందుకు మహిళలు శ్రమించారని మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడమే కాకుండా వారి జీవితాలలో సానుకూల మార్పులు తీసుకురావడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీముఖి దివ్య దేవరాజన్, ఆలోచనలతో, ఆదేశాలతో అమలు చేయబడుతుంది అని అన్నారు. మహిళలకు నిర్వహించిన పరీక్షలను పరిశీలించడానికి సర్పంచ్ బల్యాల రేఖ. అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా సమైక్య కోశాధికారి సునీత, భిక్కనూర్



ఏపీఎం సాయిలు అలాగే మండలంలో సేవలను అందిస్తున్న ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్కనూరు సర్పంచ్ బాల్యాల రేఖ మాట్లాడుతూ మహిళల్లో విద్యా ప్రాధాన్యతను గురించి వివరించే వివరిస్తూ, ఉత్సాహంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆమె అభినందించారు.

## హైకోర్టు సెక్రటరీగా శ్రావణ్ కుమార్ గౌడ్



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 29 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా, దోమకొండ మండలం, గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పూతగౌని శ్రావణ్ కుమార్ గౌడ్ గత 16 సంవత్సరాలుగా హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. గతంలో కోశాధికారిగా సేవలను అందించాడు. ప్రస్తుతం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో సెక్రెటరీగా ఎన్నిక కావడం తో భిక్కనూరు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## మహిళలకు అమ్మకు అక్షరాబ్యాసం పరీక్షలు



**నాగిరెడ్డిపేట్,మార్చి29(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వయోజన విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో అమ్మకు అక్షరాబ్యాసం అనే కార్యక్రమంను నిర్వహించినట్లు ఏపీఎం రాం నారాయణ గౌడ్ తెలిపారు.ఈ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల పేరుతో మహిళలను అక్షరాస్యులుగా మార్చేందుకు రాష్ట ప్రభుత్వం సంకల్పించిందని, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా నిరక్షరాస్యులను గుర్తించి అక్షర వికాసం పుస్తకాల సహాయంతో తెలుగు చదవడం అంకెలు గుర్తించడం సాధన చేయించారు.జిల్లాలో 526 సెంటర్లు 16వేల 331 మంది మహిళలకు పరీక్ష నిర్వహించినట్లు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నూకల శ్రీనివాస్ తెలిపారు.నాగిరెడ్డిపేట్ మండలంలో 1867 నిరక్షరాస్యులను గుర్తించడం జరిగింది.మొదటి విడతగా 26 సెంటర్లలో 500 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చాయిపల్లి సర్పంచ్ సాయిలు,ధర్మారెడ్డి సర్పంచ్ లక్ష్మి ,అక్కంపల్లి సర్పంచ్ వెంకగౌడ్, ఉప సుర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గూడెం గ్రామంలో పరీక్షల నిర్వహణ





**కామారెడ్డి రూరల్ మార్చి 29 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం, గూడెం గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, యువతలో పోటీ భావనను పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం భాగంగా కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పరీక్షలు ఘనంగా, విజయవంతంగా సాగాయి. గ్రామ ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం ఆద్యంతం చక్కగా నిర్వహించబడింది.
ఈ పరీక్షలకు గ్రామంలోని యువత, మహిళలు, స్వయం సహాయక సంఘ సభ్యులు ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మొత్తం 43 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో చదువుపై ఆసక్తి, భవిష్యత్తుపై ఆశయాలు స్పష్టంగా కనిపించాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యపై పెరుగుతున్న చైతన్యానికి ఈ కార్యక్రమం ఒక నిదర్శనంగా నిలిచింది.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో అవగాహన పెంపొందుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు, పరీక్షలు నిర్వహించి గ్రామాన్ని విద్యా పరంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి, సీసీ గంగారెడ్డి, వీవోఏలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పరీక్షల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించి, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, క్రమశిక్షణతో పరీక్షలు నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే గ్రామ యువతకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విద్యా చైతన్యం పెరిగి, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.మొత్తంగా గూడెం గ్రామంలో నిర్వహించిన ఉల్లాస్ పరీక్షలు గ్రామస్థుల ఐక్యత, విద్యపై ఆసక్తి, అభివృద్ధి పట్ల ఉన్న సంకల్పాన్ని ప్రతిబింబించాయి. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రత్యేక వైద్య శిబిరం

నాగిరెడ్డిపేట్,మార్చి29(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశామని,ఈ శిబిరంలో సాధారణ వైద్య,స్త్రీ వైద్య మరియు ప్రసూతి,ఎముకలు మరియు కీళ్ళ నొప్పులు.కంటి సమస్యలు,పళ్ళ సమస్యలు,పిల్లల వైద్య నిపుణులు పాల్గొంటారని ఆయన తెలిపారు.కావున ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఉంటుందని,క్యాంపుకు వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు.



## అల్లాపూర్‌లో ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం.

### సర్పంచ్ విజయ పోచయ్య చురుకైన పాత్ర -- ప్రజల్లో అక్షరాస్యతపై అవగాహన

**పిట్లం: మార్చి 29, (ప్రజాజ్యోతి)**

పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో అక్షరాస్యత పెంపుదలకు ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ పోచయ్య చురుకైన పాత్ర పోషించారు. ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ విజయ పోచయ్య మాట్లాడుతూ, చదువు ప్రతి ఒక్కరి హక్కు అని, అక్షరాస్యత ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామంలో నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు పైబడిన చదువు పొందని వారికి చదవడం, వ్రాయడం మాత్రమే కాకుండా జీవిత నైపుణ్యాలు, డిజిటల్, ఆర్థిక అవగాహన కూడా అందించడమే లక్ష్యమని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకున్నారు. అల్లాపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయి అక్షరాస్య గ్రామంగా మార్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ విజయ పోచయ్య పిలుపునిచ్చారు.



# ఉల్లాస్ కార్యక్రమంలో భారీగా పరీక్షల నిర్వహణ

## మహిళల అక్షరాస్యతకు చైతన్యం





కామారెడ్డిరూరల్, మార్చి 29 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో విద్యా చైతన్యాన్ని పెంపొందించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో డి ఆర్ డి వో సురేందర్ పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరీక్షలకు మొత్తం 200 మంది అభ్యాసకులు హాజరయ్యారు. ఉదయం నుంచే పరీక్షా కేంద్రానికి పెద్ద సంఖ్యలో అభ్యాసకులు చేరుకుని తమ పరీక్షలను రాశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడగా, నిర్వాహకులు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలోని మహిళలు ఎంతో ఉత్సాహంతో పరీక్షా కేంద్రానికి చేరుకుని పరీక్షలు రాయడం గమనార్హం. కుటుంబ బాధ్యతల మధ్య కూడా విద్యపై ఆసక్తి చూపుతూ ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా డి ఆర్ డి వో సురేందర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ చదువుకోవాలని, తమ పిల్లలను కూడా చదివించాలని సూచించారు. "ప్రతి ఇల్లాలి చదువు ఇంటికి వెలుగునిస్తుంది. మహిళలు అక్షరజ్ఞానం పెంపొందించుకుని సమాజంలో ఉన్నతంగా జీవించాలి" అని ఆయన పేర్కొన్నారు. మహిళల సాధికారతకు విద్యే ప్రధాన ఆయుధమని, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయ్యాల లక్ష్మి రాజు పాల్గొని మాట్లాడుతూ, గ్రామంలో విద్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అక్షరాస్యత పెంపొందించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో ఏపీఎం మోయిజ్, శ్రీనివాస్, సీబీఓ ఆడిటర్ రాము, సీసీ స్వరూప, వీవోఏలు, అభ్యాసకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ ఉల్లాస్ కార్యక్రమం గ్రామంలో విద్యా ప్రాధాన్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించగా, మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఇది ఒక మంచి అడుగుగా నిలిచింది

# కొట్టాలపల్లిలో ఉల్లాస్ పరీక్షలు నిర్వహణ



**కామారెడ్డి రూరల్ మార్చి 29 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలంలోని కొట్టాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉల్లాస్ కార్యక్రమం భాగంగా నిర్వహించిన పరీక్షలు ఆదివారం ఘనంగా, విజయవంతంగా జరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రాముఖ్యతను పెంపొందించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ముఖ్యంగా దోహదపడింది. ఈ సందర్భంగా గ్రామంలోని యువత, మహిళలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు రాశారు. గ్రామస్థులలో విద్యాపై ఉన్న ఆసక్తి, అభివృద్ధి పట్ల ఉన్న తపన ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. పరీక్షలు క్రమబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడటం విశేషం. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ ముఖ్య పాత్ర పోషించి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి విద్య అత్యంత ముఖ్యమని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పంచాయతి కార్యదర్శి దేవలక్ష్మి పరీక్షల నిర్వహణలో సమన్వయం చేసి, కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అలాగే వీవోఏ అధ్యక్షురాలు లావణ్య, సి.ఏ రాజలింగం మరియు గ్రామ సభ్యులు చురుకుగా పాల్గొని పరీక్షల నిర్వహణలో సహకారం అందించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, అభ్యర్థులకు ప్రోత్సాహం అందించారు. పరీక్షలకు హాజరైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం గ్రామాల్లో విద్యా చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే గ్రామ యువతకు మరింత ప్రేరణ లభిస్తుందని తెలిపారు.

మొత్తంగా కొట్టాలపల్లి గ్రామంలో నిర్వహించిన ఉల్లాస్ పరీక్షలు గ్రామ ప్రజల ఐక్యతను, విద్యపై ఉన్న ఆసక్తిని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి మరింత బలాన్నిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## ఇస్రోజీవాడిలో నిర్వహించిన ఉల్లాస్ ఎగ్జామ్

**-- విద్యాభివృద్ధికి గ్రామస్తుల అంకితభావం**

కామారెడ్డి రూరల్, మార్చి 29 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో విద్యా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ఉల్లాస్ ఎగ్జామ్‌ను అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసే దిశగా ఈ పరీక్షను నిర్వహించడం విశేషం.

ఈ కార్యక్రమంలో మొత్తం 18 మంది అధ్యాపకులు పాల్గొని పరీక్ష నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టారు. పరీక్ష ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఉత్తమ వాతావరణాన్ని కల్పించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏలు శివకుమార్, భాగ్యలక్ష్మి, మహిళా సంఘం అధ్యక్షురాలు రాజనర్సవ, శోభరాణి, వాలంటీర్లు వాణి, సుకన్య తదితరులు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా స్థాయిని పెంచేందుకు ఉల్లాస్ వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలో విద్యపై పెరుగుతున్న చైతన్యం అభినందనీయం అని, ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని గ్రామ పెద్దలు సూచించారు. ఉల్లాస్ ఎగ్జామ్ విజయవంతంగా నిర్వహించడంతో గ్రామంలో విద్యా వాతావరణం మరింత బలపడినట్లు కనిపిస్తోంది.



## ఎగ్జిక్యూటివ్ ను సన్మానించిన సర్పంచ్

**ఎగ్జిక్యూటివ్ మెంబర్గా విజయ్ కుమార్ ఎన్నిక**
**-సన్మానించిన సర్పంచ్ గౌడెల్లి గంగాధర్.**



**సదాశివనగర్, మార్చి 29 (ప్రజాజ్యోతి)**
రంగారెడ్డి జిల్లాబార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన పెద్దబురి విజయ్ కుమార్. ను సన్మానించిన మోడీగాం సర్పంచ్ గౌడెల్లి గంగాధర్. సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా 2026-27 సంవత్సరం బార్ అసోసియేషన్ మెంబర్గా ఎన్నికైన యువ న్యాయవాది విజయ్ కుమార్. ను శాలువాతో సన్మానించారు. భారీ మెజారిటీతో ఎగ్జిక్యూటివ్ గా గెలుపొందినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువ న్యాయవాదులకు ఆదర్శంగా ఇచ్చాడు అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు నాయకులు బాపురెడ్డి. నర్సింలు. పరువయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**నాగిరెడ్డిపేట్,మార్చి29(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని ఓ బాధిత కుటుంబానికి పోలీసులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. నాగిరెడ్డిపేట్ మండల కేంద్రానికి చెందిన మత్తమాల దుర్గమ్మ గత కొన్ని రోజులుగా నరాల బలహీనత వ్యాధితో బాధపడుతున్నారు. స్థానికుల ద్వారా ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట్ ఎస్ఐ భార్గవ్ గౌడ్ ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సీఐ రాజారెడ్డి మరియు నాగిరెడ్డిపేట్ పోలీస్ సిబ్బంది కలిసి ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల నగదును ఆదివారం అందజేశారు.

## వెలగని సెంట్రల్ లైటింగ్

**-పట్టించుకోని అధికారులు**

**సదాశివనగర్, మార్చి 29 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం పద్మాజీ వాడి చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా పై అధికారులు సెంట్రల్ లైటింగ్ వెలిగేటట్లు చూడాలని పలువురు కోరుచున్నారు.



# బంగారం కోసం అత్తను హతమార్చిన కోడలు...

### -24 గంటల్లోనే కేసును ఛేదించిన గాంధారి పోలీసులు!




**సదాశివనగర్,మార్చి29(ప్రజాజ్యోతి):**
బంగారం కోసం ఓ కోడలు తన అత్తను బండరాయితో కొట్టి హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్. తెలిపిన వివరాల ప్రకారం గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామానికి చెందిన కావటి రుక్మవ్వ (73)కు ముగ్గురు కుమారులు,ముగ్గురు కుమారుల్లో పెద్ద కుమారుడు,నడిపి కుమారుడు మృతి చెందగా,చిన్న కుమారుడు హైదరాబాదులో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.ఇందులో నడిపి కుమారుడైన భూమయ్య భార్య అయిన కోటవ్వకు మృతురాలు రుక్మవ్వతో అనేకసార్లు బంగారం,డబ్బుల విషయాలలో గొడవలు జరిగేవి.గత కొన్ని రోజుల క్రితం కోడలు అత్తను డబ్బులు అడగగా ఇవ్వకపోవడంతో కక్ష పెంచుకొని, అత్త దగ్గర ఉన్న బంగారం మరియు నగదును కాజేయాలనే ఉద్దేశంతో, శనివారం రాత్రి డబ్బులు ఇవ్వలేదని మరియు దూషించిందని కోపంతో, కోడలు తెల్లవారుజామున అత్త పడుకున్న ఇంటికి వెళ్లి రాయితో తలపై దాడి చేసి హత్య చేసింది.అనంతరం అత్త మేడలో బంగారం గుండ్లను,చెవి కమ్మలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.స్థానికులు రుక్మవ్వ కుమార్తె అయినా సజ్జనపల్లి శాంతవ్వకు సమాచారం అందించడంతో మృతదేహం దగ్గరికి వచ్చి తదేహానికి స్నానం చేయించే సమయంలో తలకు ఏదో ఆయుధంతో కొట్టినట్లుగా,ఎడమ వైపు తీవ్ర గాయం ఉన్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదురాలు తన తల్లి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ,గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చని గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేయగా,సదాశివనగర్ సీఐ సంతోష్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని,అనంతరం హత్యకు గల వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని నిందితురాలు అయిన మృతురాలి కోడలు కోటవ్వను అదుపులోకి తీసుకుని విచారించగా, కోటవ్వ రాయితో రుక్మవ్వను తలపై కొట్టి చంపి, ఆమె మెడలో ఉన్న సుమారు 1.5 తులాల బంగారు గుండ్లు మరియు బంగారు కమ్మ దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైందని.తన హత్య అనంతరం ఘటనను బయటపడకుండా ఉండేందుకు రక్తపు ఆనవాళ్లను తుడిచేసి, బంగారు ఆభరణాలు దొంగిలించిందని పేర్కొన్నారు.కేసును అత్యంత వేగంగా ఛేదించిన సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

### నల్ల లీకేజీపై స్పందించిన సర్పంచ్



**మెండోరా:మార్చి /29 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి నెహ్రూ విగ్రహానికి వెళ్లే మార్గమధ్యలో ఏర్పడిన త్రాగునీటి లీకేజీ సమస్యకు చివరికి పరిష్కారం లభించింది. ఈ సమస్యపై ఇటీవల "ప్రజా జ్యోతి"లో వెలువడిన కథనానికి స్పందించిన గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ వెంటనే చర్యలు చేపట్టారు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్, సంబంధిత సిబ్బందిని వెంట తీసుకుని ఘటనాస్థలికి చేరుకుని లీకేజీకి మరమ్మత్తు చేయించారు. దీంతో వృథాగా పోతున్న త్రాగునీరు నిలిచిపోయి, కాలనీ ప్రజలకు మళ్లీ సరైన విధంగా నల్లాల ద్వారా నీటి సరఫరా ప్రారంభమైంది.ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన "ప్రజా జ్యోతి"కు, వెంటనే స్పందించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

### 5,662 కేసులకు రాజీ పరిష్కారం

**నిజామాబాద్ రూరల్: మార్చి 29 (ప్రజా జ్యోతి)**
జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 5,662 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు.
గత నెల రోజులుగా చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా మార్చి 28 వరకు నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఐపీసీ, బీఎన్ఎస్, ఎస్ఎల్ఎల్‌కు సంబంధించిన 621 కేసులు, సైబర్ క్రైమ్ 134 కేసులు, ఈ-పెట్టి 2,190 కేసులు, డీడీ ఱ ఎంవీ యాక్ట్ కింద 2,717 కేసులు రాజీ కుదిరినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, చిన్నపాటి వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. అనవసర గొడవలకు దూరంగా ఉండాలని, రాజీ మార్గమే ఉత్తమ మార్గమని సూచించారు.సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖ, 134 సైబర్ కేసుల్లో బాధితులకు రూ.31,82,649ను తిరిగి అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.
సైబర్ మోసాలకు గురైన ప్రజలు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.
జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన సైబర్ క్రైమ్ ఏసీపీ వై. వెంకటేశ్వర్ రావు, సీఐ ముఖిద్ పాషా, సీసీఆర్‌బీ సీఐ అంజయ్య, కోర్టు డ్యూటీ సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.



### మెట్టు తండాలో డ్రైనేజీ పనుల ప్రారంభించిన సర్పంచ్



**నిజామాబాద్ రూరల్ : మార్చి, 29 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం జంగిలోడి తండ గ్రామపంచాయతీ పరిధిలోని మెట్టు తండాలో గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన డ్రైనేజీ పనులను సర్పంచ్ భూక్య గంగాధర్ ప్రారంభించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచడం, మురుగు నీటి సమస్యలను నివారించడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, ఉప సర్పంచ్ కౌసల్యా, రెడ్డి రమేష్, తండా పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ సభ్యురాళ్లకు ఉల్లాస్ పరీక్ష నిర్వహణ



**ఇందల్వాయి : (ప్రజా జ్యోతి): మార్చ్. 29**
ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘ సభ్యురాళ్లకు ఉల్లాస్ సాక్షరత పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షను గ్రామంలోని నిర్ణీత కేంద్రంలో సక్రమంగా నిర్వహించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ మేడం ప్రతి విలేజ్ ని కండక్ట్ చేసి మహిళలతో మాట్లాడడం జరిగింది మీకు ఈ పరీక్ష వల్ల ఏమన్నా లాభం ఉందా అని వారిని అడిగి తెలుసుకున్నారు అనంతరం మహిళలు మేము కొన్ని తెలియని విషయాలు కూడా తెలుసుకున్నాం మేడం అని వారికి చెప్పడం అయింది. అనంతరం గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు విద్యలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.అలాగే మహిళా సంఘ సభ్యురాళ్లు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్ష రాయడం పట్ల గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఉదయ్ సీసీ మాట్లాడుతూ మీ సంఘం ద్వారా ఎన్నో తెలియని విషయాలు తెలుసుకోవచ్చని ఆయన అన్నారు సంతకం రానివారు సంతకాలు కూడా నేర్చుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు మోత్కూర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఇంతకుముందు మహిళలు చదువు రాక వేలిముద్ర వేయడం ద్వారా చాలా నష్టపోయారని ఆయన గుర్తు చేశారు మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంఘాల్లో లేని వారిని కూడా సంఘాల్లో చేర్పించడం జరిగింది . సంతకం రాని వారు కూడా ఈరోజు చదువు నేర్చుకోవడం చాలా సంతోషకరమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సి ఏ రాధిక సీసీ ఉదయ్. పంచాయితీ సెక్రటరీ శ్రీధర్ వార్డ్ మెంబర్ బుజ్జి మహిళా సంఘాల లీడర్లు గ్రామస్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



### మహిళా సంఘ సభ్యురాళ్లకు ఉల్లాస్ పరీక్ష నిర్వహణ

**మెండోరా:మార్చి /29 (ప్రజా జ్యోతి):**
మండలంలోని దూదిగాం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘ సభ్యురాళ్లకు ఉల్లాస్ సాక్షరత పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షను గ్రామంలోని నిర్ణీత కేంద్రంలో సక్రమంగా నిర్వహించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాబా పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు విద్యలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.
అలాగే మహిళా సంఘ సభ్యురాళ్లు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్ష రాయడం పట్ల గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**ప్రజాప్రతినిధులు ఆరోగ్య సేవ కార్యక్రమంల్లో చురుకుగా పాల్గొనాలి**

**స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**





భీమ్ గల్, మార్చి 29 ప్రజాజ్యోతి

నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని,మనం నిజ జీవితంలో ఎన్ని రకాలుగా ప్రజలకు సేవ చేసిన మర్చిపోతారేమో కానీ ఆరోగ్య పరమైన ఆపద సమయంలో మనం చేసి సామాజిక ఆరోగ్య సేవను వారి జీవితకాలం మరచిపోలేరని స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. శ్రీవిష్ణు సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని ఎల్ జె ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన హెల్త్ క్యాంప్ ను విశిష్ట అతిథి నిజామాబాద్ ఐ ఎం ఏ ప్రెసిడెంట్ డాక్టర్. విశాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం తన వృత్తిలోబిజీగా ఉండే డాక్టర్లు ఎంత డబ్బు సంపాదించిన తృప్తి ఉండదని, పేదల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినపుడే సంతృప్తి చెందుతారని అన్నారు. రోజు వారిగా బిజీగా ఉండే డాక్టర్. రమణేశ్వర్ తన ఫ్రీ టైం సండే కూడా పేద ప్రజల కోసం వేచ్చించడం చాలా గోప్ప విషయమన్నారు. భీమ్ గల్ పట్టణంలో ఈ క్యాంప్ నిర్వహించినందుకు ఆయనకు అభినందించారు. ఇలాంటి క్యాంప్ లను బాల్కొండ కానిస్టెన్సీ లో మరిన్ని నిర్వహించాలని ఆయన కోరారు. మీరు నిర్వహించే అన్ని క్యాంప్ లకు మమ్మల్ని భాగస్వాములను చేయాలని కోరారు. తన సహచరులు, అనుచరులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులందరూ ఇలాంటి హెల్త్ క్యాంప్ ల్లో చురుకుగా పాల్గొనాలని, తమ తమ పరిధిలో ఆరోగ్య పరమైన సహాయం లో ముందుండాలని సూచించారు. మనం ఆపదలో ఆరోగ్య విషయంలో చేసే సేవను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని ఆయన అన్నారు.అనంతరం శ్రీవిష్ణు సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్. రమణేశ్వర్ మాట్లాడుతూ మన జిల్లాతో పాటుగా పక్క జిల్లాలైన కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో సైతం ఈ ఫ్రీ హెల్త్ క్యాంప్ లను నిరహిస్తున్నామని, ఈ క్యాంప్ ల ద్వారా పేద రోగులకు వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా అంద జెస్తున్నామని అన్నారు. ఈ క్యాంప్ ల్లో తీవ్ర అన్నారోగ్యంతో ఉన్న రోగులు వస్తే వారికి మెరుగైన చికిత్స అందించేందుకు శ్రీవిష్ణు హాస్పిటల్ కు రావాలని చెప్పి తక్కువ ఖర్చుతో నయం చేసి పంపుతున్నమన్నారు.ఈ క్యాంప్ ద్వారా సుమారు 200 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్.రమణేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ మున్సిపల్ చైర్మన్ బొదిరే నాగమణి స్వామి, మాజీ ఎంపిపి కన్నె సురేందర్, వైస్ చైర్మన్ సంటి లత నర్సయ్య, పురానిపేట్ సర్పంచ్ బుర్ర దేవేందర్, మాజీ సర్పంచ్ కోటగిరి బాల గంగాధర్, కౌన్సిలర్లు సందీప్, అంజుమ్, నాగేంద్ర బాబు, పర్స కుశలత అనంత్ రావు, వైద్య బృందం డా. జయ ప్రకాష్, డా. మోహన్, డా. లక్ష్మి రెడ్డి, డా. విట్టల్, మేనేజ్మెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లాస్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో, ఏపీఎం

**మెండోరా:మార్చి/ 29 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం--2020లో భాగంగా అమలులో ఉన్న 'ఉల్లాస్' కార్యక్రమం కింద నిర్వహిస్తున్న వయోజన సాక్షరత పరీక్షలను మెండోరా మండలంలో ఎంపీడీవో కే. లక్ష్మణ్, ఏపీఎం గంగరాజు కలిసి పరిశీలించారు. మండలంలోని మొత్తం 6 ఉల్లాస్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన వారు, అక్కడి ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణ విధానం, అభ్యాసకుల హాజరును సమీక్షించారు. ఇన్విజిలేటర్ల సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరుగుతున్నాయని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండేలా సిబ్బందికి ఎంపీడీవో లక్ష్మణ్ దిశానిర్దేశం చేశారు.వయోజన విద్యలో భాగంగా నిరక్షరాస్య మహిళలకు చదవడం, రాయడం నేర్పించడం ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. మండలంలో మొత్తం 361 మంది అభ్యాసకులకు గాను 352 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో డీపీఎం రాజేశ్వర్, ఏపీఎం గంగరాజు, సీసీలు, గ్రామ సంఘాల ఒబీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి ఉల్లాస్‌లో వయోజన విద్య పరీక్షలు



**నిజామాబాద్ రూరల్, మార్చ్: 29 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షలను ఘనంగా నిర్వహించారు. డి.ఆర్.డి.ఏ / ఎస్.ఇ.ఆర్.పీ ద్వారా ఈ పరీక్షలు నిర్వహించబడుతున్నాయి.సిరికొండ మండలంలో మొత్తం 1605 మంది నిరక్షరాస్యులను గుర్తించగా, 13 పరీక్ష కేంద్రాల్లో 726 మంది పరీక్షలకు హాజరయ్యారు. మహిళలు పరీక్షలు రాయడానికి ఉత్సాహంగా ముందుకు రావడం విశేషమని ఏపీఎం సువర్ణ తెలిపారు. పరీక్ష కేంద్రాలను గ్రామ సర్పంచులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య ఎంతో కీలకమని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ నుంచి ఏపీఎం కిరణ్, జిల్లా వయోజన విద్యాశాఖకు చెందిన శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రాములు, ఏపీఎం సువర్ణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, వీడీసీ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# అంజన్న భక్తుల పాదయాత్ర ప్రారంభం



**నిజామాబాద్ రూరల్: మార్చ్, 29 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రం నుంచి అంజన్న మాల ధరించిన భక్తులు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. సిరికొండ నుంచి వేములవాడ మీదుగా కొండగట్టు వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, గ్రామంలో పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సంకల్పంతో మొక్కులు పెట్టుకొని పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. మొక్కులు నెరవేరాలని ప్రార్థిస్తూ భక్తులు భక్తి శ్రద్ధలతో ముందుకు సాగుతున్నారు.ధర్మపురి సతీష్ సాయిలు మాట్లాడుతూ, అంజన్న స్వామి కృపతో గ్రామానికి శ్రేయస్సు కలగాలని కోరుకుంటూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

# రూ.3 లక్షల ఎల్‌వోసీ లేక అందజేసిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్: మార్చ్: 29 (ప్రజా జ్యోతి)**

నిరుపేదలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన తారక్ భూదేవి అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స కోసం రూ.3 లక్షలు అవసరమని వైద్యులు సూచించగా, సంబంధిత ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) లేఖను ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# అలరించిన అల్ఫోర్స్ స్కూల్ డే ప్రోగ్రాం

**ఆర్మూర్ మార్చి 30 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ పట్టణం లోని విద్యానగర్ కాలనీ లోగాలా అల్ఫోర్స్ లిటిల్ నేషనల్ స్కూల్ లో స్కూల్ డే నిర్వహించారు.దీనికి ముఖ్య అధితి గా అల్ఫోర్స్ స్కూల్స్ సుప్రీం పౌండేషన్ అండ్ ఏడ్యుకేషన్ చైర్మెన్ డాక్టర్, వి నరేందర్ రెడ్డి ,పాల్గొన్నారు. ఆయన మాట్లాడతూ అల్ఫోర్స్ స్కూల్స్ కాలేజ్ లలో విద్యా చాలా పటిష్టంగా ఉంటుంది పదవతరగతి లో రిజల్ట్ బాగా వచ్చాయి ఇంటర్ లో కూడా బాగానే వచ్చాయి ఇక్కడ ఐఐటీ జెఈఈ మేయిన్స్ తో పాటు చక్కని విద్యా అందిచపడుతుంది అల్ఫోర్స్ అంటే విద్యలో అద్భుతమైన ఫలితాలను రాబట్టెందుకు క్రమశిక్షణ తో కూడిన చదువు బోధించి ప్రతి విద్యార్థి ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడం మా విద్యా సంస్థల లక్ష్యం అని అన్నారు. విద్యార్థుల ప్రఫార్మేన్స్ చాలా బాగా నచ్చాయి ఈ స్కూల్ డే ప్రోగ్రాం లో మున్సిపల్ ఛైర్మెన్ గోనె లహరి రఘు, స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్స్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉల్లాస్ సాక్షరత పరీక్ష





**ఇందల్వాయి : (ప్రజా జ్యోతి): మార్చ్. 29**

ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లె మల్లాపూర్ గ్రామాల పరిధిలో మహిళా సంఘ సభ్యురాళ్లకు ఉల్లాస్ సాక్షరత పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షను గ్రామంలోని నిర్ణీత కేంద్రంలో సక్రమంగా నిర్వహించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏపీఎం మేడం ప్రతి విలేజ్ ని కండక్ట్ చేసి మహిళలతో మాట్లాడడం జరిగింది మీకు ఈ పరీక్ష వల్ల ఏమన్నా లాభం ఉందా అని వారిని అడిగి తెలుసుకున్నారు అనంతరం మహిళలు మేము కొన్ని తెలియని విషయాలు కూడా తెలుసుకున్నాం మేడం అని వారికి చెప్పడం అయింది. అనంతరం గ్రామాల సర్పంచులు మఠంలా శేఖర్. మోహన్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు విద్యలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.

అలాగే మహిళా సంఘ సభ్యురాళ్లు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్ష రాయడం పట్ల గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఉదయ్ సీసీ మాట్లాడుతూ మీ సంఘం ద్వారా ఎన్నో తెలియని విషయాలు తెలుసుకోవచ్చని ఆయన అన్నారు సంతకం రానివారు సంతకాలు కూడా నేర్చుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు మోత్కూర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఇంతకుముందు మహిళలు చదువు రాక వేలిముద్ర వేయడం ద్వారా చాలా నష్టపోయారని ఆయన గుర్తు చేశారు మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంఘాల్లో లేని వారిని కూడా సంఘాల్లో చేర్పించడం జరిగింది . సంతకం రాని వారు కూడా ఈరోజు చదువు నేర్చుకోవడం చాలా సంతోషకరమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పిఏ శ్రీనివాస్ రెడ్డి. సీసీ ఉదయ్. ఎంపీ ఓ మహిళా సంఘాల లీడర్లు గ్రామస్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నారై శశాంక్ సేవలు అద్భుతం

**బోధన్ ప్రజా జ్యోతి**

బాన్సువాడ నియోజకవర్గం లో బిజెపిలో నాడు మాల్యాద్రి రెడ్డి అన్న నేడు శశాంక్ సేవలు అద్భుతమని ప్రజలు కొనియాడుతున్నారు.

ఎన్నారై శశాంక్ పర్మినెంట్ గా బిజెపి పార్టీలోనే ఉంటారా లేక వారు కూడా గతంలో బిజెపి పార్టీలో ఉండి ఇతర పార్టీలోకి వెళ్లి కనిపించకుండా పోయిన వారు లాగా మిగిలిపోతారా అనే ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

బాన్సువాడ నియోజకవర్గం లో బిజెపి పార్టీలో ఇన్చార్జి ఎవరు గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఎండల లక్ష్మీనారాయణ అంటున్నారు కానీ కొంతమంది మాత్రం ఎన్నారై శశాంక్ అంటున్నారు ఎవరు ఏది వాస్తవం అని చర్చలు మాత్రం జోరుగా జరుగుతున్నాయి.కొద్ది రాజులు మాత్రమే నియోజకవర్గంలో అందుబాటులో ఉండి మళ్లీ ఇతర దేశాలకు వెళ్తున్న శశాంకు ఉన్నన్ని రోజులు మంచి సేవా కార్యక్రమం చేసి ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్నారని ప్రజలు అంటున్నారు. ఆర్థిక సహకారాలు చేస్తున్నారు గతంలో కొంతమంది ఇదే ధోరణిలో ఇలాగే చేశారు మళ్లీ ఎక్కడున్నారో తెలియని పరిస్థితి నెలకొందని అలా కాకుండా పర్మినెంట్గా బాన్సువాడ నియోజకవర్గంలో సేవలు అందించడంలో శశాంక్ ఉండాలని ప్రజలు కోరుతున్నారుభవిష్యత్తులో బాన్సువాడ నియోజకవర్గం లో బిజెపి పార్టీలో ఎవరు ఉంటారు, ప్రస్తుతం ఎన్నారై కోనేరు శశాంక్ మూలంగా బిజెపి పార్టీ ప్రజల్లో దూసుకుపోతుంది, భరోసా ఏర్పడుతుందని చర్చ ఇది కంటిన్యూగా కొనసాగుతుందా లేక డిస్కంటిన్యూ అయ్యే అవకాశాలు ఉన్నాయా ఏది నిజం అనే చర్చలు మాత్రం జరుగుతున్నాయి.

గతంలో ఉండి హల్చల్ చేసినారు వెళ్లిపోయిన దాఖలు మళ్లీ పున్నృతం అవుతాయా లేక కోనేరు శశాంక్ ఎన్నారై పర్మినెంట్ గా ఉంటారా వేచి చూడాలని ప్రజలు భావిస్తున్నారు.గతంలో ఉన్నవారికి కొంతమంది రాంగ్ గైడెన్స్ ఇవ్వడం వల్ల గతంలో వారు వెళ్లిపోయారు అనేది చర్చ అయితే ప్రస్తుతం ఉన్న వారికి రాంగ్ గైడెన్స్ ఇచ్చేవారు ఉన్నారా లేక మంచి గైడెన్స్ ఇచ్చేవారు ఉన్నారా, నిల దక్కుకునే పరిస్థితులు ఉన్నాయా, మంచి సేవలు ఏ విధంగా అయితే ప్రస్తుతం కొనసాగుతున్నాయో మళ్లీ శాశ్వతంగా నియోజకవర్గంలో కొనసాగే అవకాశాలు ఉన్నాయా ఏది నిజం అనే చర్చ మాత్రం జోరుగా జరుగుతుంది.



## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి జీవన్ రెడ్డిది కాదు

**బోధన్ ప్రజా జ్యోతి**

ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ది కాదని నిజామాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం ఏ వహీద్ భాయ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దేశానికి ఆదర్శమని అన్నారు అలాంటి మహా నేత బాన్సువాడ నియోజకవర్గం లో ఉండడం బాన్సువాడ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. సుమారు గత ఎనిమిది పర్యాయలుగా ఎమ్మెల్యే చేసిన ఘనత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఉందంటే బాన్సువాడ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందింది, అభివృద్ధి చెందడం వల్ల ప్రజలు మాటిమాటికి ఆయనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తున్నారంటే ఆయన ఘనతను తెలుసుకోవాల్సిన అవసరం జీవన్ రెడ్డికి ఉందని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి దశలో ముందుకు కొనసాగుతుందని ఇంత అభివృద్ధి ఎక్కడైనా ఉంటే ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చూపిస్తారా అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నో పర్యాయలుగా మంత్రిగా అదే విధంగా స్పీకర్గా వ్యవసాయ శాఖ సలహాదారులుగా చేసిన ఘనత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఉందని అన్నారు. అంతేకాకుండా లక్ష్మీ పుత్రులుగా పేరుగాంచిన ఘనత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఉందని అన్నారు. ఆయన పట్ల కారు కూతలు, అనవసరమైన విమర్శలు చేస్తే సహించేది లేదని తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరికలు చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరికలు చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఒక గుర్తింపు వచ్చిందంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లనే అని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. బాన్సువాడ నియోజకవర్గం అన్నీ వర్గ ప్రజల నోట్లో ఒక దేవునిగా లక్ష్మీ పుత్రునిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని ప్రజలు కొనియాడుతున్నారని అలాంటి మహా నేత పై అనవసరమైన తిట్ల పురాణం చేస్తే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరికలు చేశారు.



# ధాన్యం దళారుల పాలు



బోధన్ ప్రజా జ్యోతి

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో బోధన్, వర్ని కోటగిరి ఉమ్మడి మండలాలతో పాటు రెండు జిల్లాల్లో చాలా చోట్ల రైతులు వరి పంటలు పండించడంలో ఫస్ట్ ఉంటారు .అందరికంటే ముందు వరి పంటలు పండించి హార్వెస్టింగ్ చేయడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల తమ ధాన్యానికి అధిక డిమాండ్ ఉంటుందని రైతులు పోటాపోటీగా పంటలు పండించి తొందరగా హార్వెస్టింగ్ చేస్తారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతుల ధాన్యాలను హైదరాబాద్, మంగళూరు, బెంగళూరు ,కర్ణాటక, మహారాష్ట్ర తో పాటు పలుచోట్ల ఉన్న వ్యాపారస్తులు స్థానికంగా ఉన్న బ్రోకర్ ద్వారా రైతుల ను ఆశ్రయించి 2200 నుంచి 2300 ధాన్యం ధర ఉండగా కేవలం 18 నుంచి 19 వందల రూపాయలకి కొనుగోలు చేసి తీసుకు వెళుతున్న వైనం నెలకొంటుందని రైతులు లబోదిబోమంటున్నారు. దళారులు ఇప్పటికే రైతులకు అవసరాల ను ఆసరగా చేసుకుని ప్రభుత్వం ధాన్యాలు కొనుగల్ కేంద్రాలు నిండా మోసం చేసిన వైనం నెలకొంటుందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాణించకపోవడం వల్ల రైతులను నిండా ముంచుతున్నారని రైతులు అంటున్నారు. దళారులదే ఇష్టరాజ్యంగా మారిందని ఇష్టం వచ్చిన ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు. ఈ ధరకు కొనుగోలు చేస్తే గిట్టుబాటు అవుతలేదని అప్పులు వాటి వడ్డీ పెరిగి ఆత్మహత్యలు శరణమని రైతులు తమ గోడును విన్నవిస్తున్నారు,

### వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపం

రైతులు ఆరుగాలలపాటు కష్టించి పండించిన పంట నోటికి వచ్చే సమయంలో వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపంగా మారింది. ఈదురుగాలు లు, వడగండ్ల వర్షం కురియడంతో రైతులు పండించిన ధాన్యం సుమారు 80% వరకు నష్టపోవడం జరిగిందని కేవలం 20% మాత్రమే ధాన్యం చేతికి వచ్చిందని చేతికి వచ్చిన ధాన్యం అమ్ముదామంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ,దళారులు ఆశ్రయించి వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆపోతున్నారు. ఎకరానికి 40 నుంచి ఆపై బస్తాలు రావాల్సి ఉండగా సుమారు 15 నుంచి 20 బస్తాలు మాత్రమే పడడం జరిగిందని కొన్ని చోట్ల అంతా కూడా ధాన్యం పండలేదని తీవ్రంగా వర్షానికి దెబ్బతినడం జరిగిందని రైతులు అంటున్నారు.

### కౌలు రైతుల పరిస్థితి ఆగమ గోచారం

కౌలు రైతుల పరిస్థితి చాలా ఘోరంగా మారిందని వడగండ్ల వర్షంతో పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో కవులు ఎలా కట్టాలి ,పెట్టుబడి రాకపోవడంతో తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆలోచనలో పడ్డారు. ఒక ఎకరానికి 40 నుంచి ఆపై బస్తాలు పడాల్సిన ధాన్యం కేవలం 10 నుంచి 15, 20 మధ్యలో ధాన్యం బస్తాలు పండటం జరిగిందని 80% వరకు పూర్తిగా నష్టపోవడం జరిగిందని పెట్టుబడి లక్షల్లో పెట్టడం జరిగిందని రైతులు అంటున్నారు. ఉన్న ధాన్యం అమ్ముదామంటే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరగలేదని దళారులు తమల్ని ఆశ్రయించి తక్కువ ధరకే కొనుగోలు చేసి తమకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని రైతులు అంటున్నారు.ఈ సంవత్సరం ఈ రబి సీజన్లో హార్వెస్టింగ్ స్టార్ట్ అయి చాలా రోజులు అవుతుందని ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఊసు లేదని ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి గిట్టుబాటు ధర రైతులకు కల్పించాలని రైతులకు కోరుతున్నారు అదేవిధంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని లేనిపక్షంలో ఆత్మహత్య శరణం అని రైతులు అంటున్నారు.

